పలు కుటుంబాలకు హరీశ్‌రావు పరామర్శ

ఎన్సాన్‌పల్లి మాజీ ఎంపీటీసీ యాదగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట, నవంబర్ 6: సిద్దిపేట నియోజకవర్గం వ్యాప్తంగా పలు కుటుంబాలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు బుధవారం పరామర్శించారు. సిద్దిపేట పట్టణానికి చెందిన మార్వాడీ సమాజ పెద్ద, ప్రముఖ వ్యాపారవేత్త విజయకుమార్ గుండె పోటుతో మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న హరీశ్‌రావు మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్‌తో కలిసి విజయ్‌కుమార్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ బోలగం యాదగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సిద్దిపేట అర్బన్ మండలం బూరుగుపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రవెల్లి శ్రీనివాసరావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని అతడిని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. బక్రిచెప్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు బాబు తండ్రి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ వైర్మన్ రాజనర్సు, సుడా మాజీ చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సబ్ ట్రెజరీ కార్యాలయం వద్ద పెన్షనర్ల నిరసన

చేర్యాల సబ్ ట్రెజరీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న పెన్షనర్లు

చేర్యాల, నవంబర్ 6 : పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ చేర్యాల యూనిట్ ఆధ్వర్యంలో పట్టణంలోని సబ్ ట్రెజరీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.అనంతరం పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్‌టీవోకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పెన్షనర్ల ప్రతినిధులు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎం.అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి, పి.యాదయ్య, జి.పాండురంగం, వి.రామ బ్రహ్మం, ఆర్.సుదర్శనం, కె.ఎల్లారెడ్డి, ఎస్.రామచంద్రరావు, ఉదయప్రకాశ్, ఎ.సుదర్శనం, ఏ.యశోద జిల్లా కన్వీనర్ బి.బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

విద్యార్థులకు చేస్తున్న వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్,అధ్యాపకులు

చేర్యాల, నవంబర్ 6 : పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. ప్రిన్సిపాల్ అశోక్‌బాబు ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు నిత్యం వైద్య పరీక్షలు చేయిస్తున్నామని, సాధారణ పరీక్షలతో పాటు ఆర్‌బీఎస్ టెస్టులు సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధ్యాపకులు నర్సింహ్మాచారి, నర్సింహులు, ఆరోగ్యరెడ్డి, వైద్యుడు సలీం,హెల్త్ సూపర్‌వైజర్ అస్మా, ఏఎన్ఎం అనుషా, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను కేటాయించాలని వినతి

డీఈవోకు వినతి పత్రం అందజేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ ఆలేటి యాదగిరి

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 6: మద్దూరు మండలంలోని వల్లంపట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను కేటాయించాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) శ్రీనివాస్‌రెడ్డికి కోపరేటివ్ సొసైటీ(డీసీసీబీ) ఉమ్మడి వరంగల్ జిల్లా డైరెక్టర్ ఆలేటి యాదగిరి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వల్లంపట్ల పాఠశాలలో పనిచేస్తున్న ఆరుగురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లగా వారి స్థానంలో కొత్తగా ముగ్గురు ఉపాధ్యాయులు వచ్చారన్నారు. పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బొడ్డు రవీందర్, ముస్త్యాల రవి, ఎండీ సాధిక్ పాల్గొన్నారు.

ఉద్యోగికి విరమణ సహజం

సిద్దిపేట టౌన్,నవంబర్ 6 : ప్రభుత్వ ఉద్యోగికి విరమణ సహజమని ఏకలవ్య ఎరుకుల సంఘం సిద్దిపేట అధ్యక్షుడు కెమ్మసారం రాజేశ్‌ఖన్నా అన్నారు.ఆర్టీసీలో విధులు నిర్వర్తించి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన కెమ్మసారం ఎల్లయ్యను ఏకలవ్య సంక్షేమ భవనంలో బుధవారం సత్కరించారు. మురళి, పోచయ్య,నాగరాజు, నర్సింహులు, రాజు,నవీన్,సంతోష్‌కుమార్, శ్రవణ్‌కుమార్, చంద్రం, పెంటయ్య, విష్ణు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

డీఐఈవో రవీందర్‌రెడ్డిని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ రాజన్న, అధ్యాపకులు

జగదేవపూర్, నవంబర్6: ఇంటర్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈవో) రవీందర్ రెడ్డి కోరారు. బుధవారం జగదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసిన పలు రికార్డులు, రిజిస్ట్రర్‌ను పరిశీలించారు. కళాశాలను సందర్శించిన డీఐఈవో రవీందర్‌రెడ్డిని అధ్యాపకులతో కలిసి ప్రిన్సిపాల్ రాజన్న సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు చాందికుమారి, శ్రీలత, శ్రీదేవి, విజయ్ శ్రీనివాస్, పీవీఎన్ చార్య, శ్రీధర్ శేఖర్, మోహన్, సతీశ్, స్వామి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

కొండాపూర్‌లో గడ్డిమందు ఆవిష్కరణ

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్6:ధూళిమిట్ట మండలంలోని కొండాపూర్, కూటిగల్ గ్రామాల్లో నిర్వహించిన క్షేత్ర ప్రదర్శనలో ట్రాక్టర్ బాండ్ ఇన్వెక్టిసైడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో మొక్కజొన్న పంటలో కలుపు నివారణ కోసం 'టోరి సూపర్' అనే గడ్డి మందును రైతుల సమక్షంలో ఆవిష్కరించారు. కొండాపూర్‌లో రైతు జాటోత్ లక్ష్మణ్ నాయక్ మొక్కజొన్న పంటను సందర్శించి టోరి సూపర్ గడ్డి మందు పనితీరును కంపెనీ ప్రతినిధులు, రైతులు పరిశీలించారు. కార్యక్రమంలో టాక్టర్ బాండ్ ఇన్వెక్టిసైడ్స్ కంపెనీ సేల్స్ ఆఫీసర్ గడిపె అనిల్ కుమార్, సేల్స్ ట్రైనీ ఉపేందర్, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్6: హైదరాబాద్‌లో ఈ నెల 8న నుంచి జరుగనున్న రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 హ్యాండ్ బాల్ క్రీడల్లో పాల్గొననున్న ఉమ్మడి మెదక్ జట్టు కోసం బుధవారం మద్దూరులోని మోడల్ స్కూల్‌లో పీడీ దామెర ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో క్రీడాకారులను ఎంపిక చేశారు. సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాల నుంచి 110మంది క్రీడాకారులు హాజరుకాగా బాలుర నుంచి 20 మంది, బాలికల నుంచి 20మందిని పోటీలకు ఎంపిక చేశారు. ప్రిన్సిపాల్ గణేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లేశం, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేశం, మండల అధ్యక్షుడు మనోహర్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శౌకత్ అలీ పాల్గొన్నారు

లింగాపూర్‌లో ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్6: ధూళిమిట్ట మండలం లింగాపూర్‌లోని రాజరాజేశ్వరస్వామి, ఆంజనేయస్వామి దేవాలయ 23వ వార్షికోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. అర్చకులు తిగుల్ల రామమూర్తి శర్మ వైదిక నిర్వహణలో ఉదయం గణపతి పూజ, ప్రధాన కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠ తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు పార్నంది ఆంజనేయశర్మ, నర్సింహామూర్తి, దేవాలయ కమిటీ అధ్యక్షుడు సిరిమల్ల భాస్కర్, ఉపాధ్యక్షులు జెల్ల శ్రీనివాస్, భీంరెడ్డి జగత్‌రెడ్డి, కార్యదర్శి కోరండ్ల వెంకటేశ్, సహాయ కార్యదర్శి టి. శేఖర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు సరికొండ రాంరెడ్డి, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కులగణన సర్వే షురూ



మద్దూరు: రేబర్తిలోని ఓ ఇంటికి స్టిక్కర్ అంటిస్తున్న అధికారులు

హుస్నాబాద్‌టౌన్, నవంబర్ 6: రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కులగణన సర్వే పట్టణంలో ప్రారంభమైంది. ఉదయం నుంచే ఇంటింటికీ వెళ్లి సర్వేకు సంబంధించిన స్టిక్కర్లు అంటించారు. పట్టణంలోని 20 వార్డుల్లో సర్వే కోసం 57మంది ఉపాధ్యాయులు, వార్డు అధికారులు, ఆర్పీలను నియమించారు. పట్టణంలో 8,610 కుటుంబాలు ఉన్నట్లు గుర్తించామని, కొత్తగా కుటుంబాలు పెరిగినా సర్వే చేసే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్ తెలిపారు. సర్వే బృందాలు ఆయా ఇండ్ల యజమానులకు సంబంధించి వివరాలను సేకరించి నమోదు చేశారు. బుధవారం కేవలం ఇంటి యజమాని పేరును మాత్రమే నమోదు చేసిన అధికారులు 8వతేదీ నుంచి సర్వేకు వస్తామని కుటుంబాలకు వివరించారు.

ఇండ్ల జాబితా నమోదు ప్రారంభం

అక్కన్నపేట, నవంబర్ 6: కులగణన సర్వేలో భాగంగా మండలం వ్యాప్తంగా ఇండ్ల జాబితా నమోదు ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు ఆయా గ్రామాల్లోని ఇంటింటికీ వెళ్లి జాబితా నమోదు స్టిక్కర్‌ను అతికించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గ్రామాల్లో పర్యటించిన ఎన్యూమరేటర్లు

చేర్యాల, నవంబర్ 6 : ప్రభుత్వం ప్రారంభించిన సమగ్ర సర్వేలో భాగంగా చేర్యాల మున్సిపాలిటీతో పాటు చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో ఎన్యూమరేటర్లు పర్యటించారు.ఈ సందర్భంగా ఆయా ఎన్యూమరేటర్లకు కేటాయించిన గృహాలను గుర్తించారు.మూడు రోజుల పాటు గృహాల గుర్తింపు ముగిసిన అనంతరం కుటుంబ యజమానుల నుంచి వివరాలు సేకరించే సర్వే ప్రారంభించనున్నట్లు ఎన్యూమరేటర్లు తెలిపారు.

సర్వేను విజయవంతం చేయాలి

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 6:రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని మద్దూరు, ధూళిమిట్ట మండలాల తహసీల్దార్లు ఎంజీ రహీం, మధుసూదన్ కోరారు. రెండు మండలాల్లో సర్వే అధికారులు గ్రామాల్లోని పలు ఇండ్లను సందర్శించి డోర్లకు స్టిక్కర్లు అంటించారు.

కొమురవెల్లిలో

కొమురవెల్లి, నవంబర్ 6 : మండలం వ్యాప్తంగా కులగణన సర్వేలో భాగంగా మొదటి రోజు ఇండ్ల జాబితా తయారు చేసి ఇంటింటికీ మ్యాపింగ్ చేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎసికే అహ్మద్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో కుమారస్వామి, డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్ ఆర్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వివరాలు క్షుణ్ణంగా నమోదు చేయాలి

సిద్దిపేట, నవంబర్ 6 : సమగ్ర కుటుంబ సర్వే వివరాలు క్షుణ్ణంగా నమోదు చేయాలని అదనపు కలెక్టర్ అబ్దుల్ హబీద్ సూచించారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లిలో సమగ్ర కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క ఇల్లు కూడా మిస్ కాకుండా పకడ్బందీగా వివరాలను నమోదు చేసి స్టిక్కర్ వేయాలన్నారు. 9 నుంచి వివరాలు నమోదు చేయాలని కులగణన ఎన్యూమరేటర్లు, సూపరవైజర్లకు సూచించారు. కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, తహసీల్దార్ సలీమ్ మియా పాల్గొన్నారు. అనంతరం నంగునూరు మండలం ముండ్రాయిలో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల సర్వేలో పాల్గొన్నారు.

సర్వేను పరిశీలించిన జడ్పీసీఈవో

బెజ్జంకి, నవంబర్ 6: మండలంలోని రేగుల పల్లిలో కొనసాగుతున్న కులగణన సర్వేను జడ్పీసీఈవో రమేశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి కుటుంబం యజమాని ఇచ్చిన వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో ప్రవీణ్, అధికారులు, సిబ్బంది ఉన్నారు..

హుస్నాబాద్‌టౌన్: పట్టణంలోని కేబీకాలనీలో వివరాలు సేకరిస్తున్న అధికారులు

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

ధర్మారెడ్డిపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

గజ్వేల్, నవంబర్ 6: రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం వేగం పెంచాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ధర్మారెడ్డిపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత డబ్బులు సకాలంలో రైతుల ఖాతాల్లో వేయాలని, అందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొనుగోలు చేసిన టార్పాలిన్ కవర్లే ఉన్నాయని, ప్రభుత్వం రైతుల కోసం కొత్త టార్పాలిన్ కవర్లను కొనుగోలు చేయలేదన్నారు. గ్రామాల్లో దళారులను అరికట్టి రైతులకు న్యాయం చేసేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. అన్ని రకాల సన్నరకం ధాన్యానికి బోనస్ చెల్లించి రైతులను ఆదుకోవాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జెజాల వెంకటేశం గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీయొద్దిన్, ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, మాజీ వైస్ ఎంపీపీ కృష్ణాగౌడ్ పాల్గొన్నారు.

మిరుదొడ్డి మండలంలో....

మిరుదొడ్డి నవంబర్ 6: రైతుల తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని డీఆర్డీవో పీడీ జగదేవ్ ఆర్యా అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండలంలోని ధర్మరం,మల్లుపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి పరిశీలించారు.కార్యక్రమంలో ఏపీఎం దాకయ్య పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం

సిద్దిపేట కమాన్, నవంబర్ 6 : నీలకంఠ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమని మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని 2వ వార్డు నర్సాపురం ప్రభుత్వ పాఠశాలలో క్యాంపును స్థానిక వార్డు కౌన్సిలర్ నాయిని చంద్రంతో కలిసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు దంత వైద్యుడు కడవేరుగు శ్రీకాంత్ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోహిణి, ఉపాధ్యాయ బృందం, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

గజ్వేల్, నవంబర్ 6: గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆరోపించారు.బుధవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గురుకులాల్లో జరుగుతున్న వరుస ఘటనలతో పిల్లల్ని చదివించాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. కేసీఆర్ పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే మహోన్నత లక్ష్యంతో గురుకులాలు ఏర్పాటు చేస్తే నేడు అవి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో విద్యార్థులు ఎవరెస్టు ఎక్కే స్థాయికి ఎదిగితే నేడు గురుకులాల్లో విద్యార్థులను ఎలుకలు కరిచేస్థాయికి తీసుకొచ్చారన్నారు. నాణ్యమైన ఆహారాన్ని అందించలేని దుస్థితిని తీసుకొచ్చారని, దాంతో విద్యార్థులు అనారోగ్యాలకు గురవుతూ దవాఖానల్లో చేరినా ప్రభుత్వం, అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు.గురుకులాల్లో జరుగుతున్న ఘటనలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించి కావాల్సిన వసతులు కల్పించాలని, లేనిపక్షంలో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

కాంగ్రెస్‌కు అశోక్ గుడ్‌బై

సిద్దిపేట టౌన్,నవంబర్ 6 : దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం జిల్లా అధ్యక్షుడు కెమ్మసారం అశోక్ కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పారు. మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్‌రావు కెమ్మసారం అశోక్‌కు కండువా కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.

ఆర్థిక సాయం అందజేత

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి) నవంబర్ 6: అక్బర్‌పేట- భూంపల్లి మండలంలోని రుద్రారంలో ఇటీవల భూమయ్య మృతి చెందాడు. బుధవారం మృతుడి కుటుంబసభ్యులను మాజీ ఉప్ప సర్పంచ్ పరశురాములు పరామర్శించి ఆర్థికసాయంతో పాటు బియ్యం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు హుస్నాబాద్‌లో మంత్రి పర్యటన

హుస్నాబాద్, నవంబర్ 6: హుస్నాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం గురువారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు 9వ వార్డులోని భానుదవాఖాన వద్ద, 11.30గంటలకు 4వ వార్డులోని కాశికానీ వద్ద, మధ్యాహ్నం 12గంటలకు 5వ వార్డులోని కేజేఆర్ గార్డెన్ వద్ద, 12.30 గంటలకు 18వ వార్డులోని జంగాల కాలనీ వద్ద సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు అందజేత

చిన్నకోడూరు, నవంబర్ 6 : చిన్నకోడూరు మండలం ఇబ్రాహింనగర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం టై, బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎస్.యాదవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదవాలన్నారు. నేస్తం ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రకాశ్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిద్దెంకి యాదగిరి, రంజిత, బాల్ నరసయ్య, మహిపాల్ రెడ్డి, వినోలియరాణి, చంద్రప్రసాద్, నేస్తం ఫౌండేషన్ సభ్యులు రామచంద్రం, సతీశ్ కుమార్, ఎల్లంగౌడ్, చంద్రం పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

బెజ్జంకి, నవంబర్ 6: మండల కేంద్రంలోని శ్రీసత్యసాయి గురుకుల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై ఎస్సై కృష్ణారెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటీపీ, బ్యాంకు, ఆధార్ వివరాలను గుర్తు తెలియని వ్యక్తులకు ఇవ్వరాదని, సైబర్ నేరాలపై విద్యార్థులు, ప్రజలు అవగాహన కలిగి ఉండి మోసాలను తిప్పికొట్టాలని సూచించారు. ఆయన వెంట అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు ఉన్నారు.

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

సిద్దిపేట కలెక్టరేట్, నవంబర్6: గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించి, పర్మినెంట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం డీఎల్‌పీవోకి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

మూడు పంటల సాగు అభినందనీయం

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్6: మద్దూరులో రైతు కంఠారెడ్డి మధుసూదన్‌రెడ్డి తన వ్యవసాయ భూమిలో ఏకకాలంలో మూడు పంటలు సాగు చేయడం అభినందనీయమని మద్దూరు మండల వ్యవసాయాధికారి రామకృష్ణ తెలిపారు. బుధవారం మధుసూదన్‌రెడ్డి సాగు చేసిన డ్రాగన్, పత్తి, మునగ పంటలను వ్యవసాయశాఖ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఏవో రామకృష్ణ మాట్లాడుతూ రైతులు ప్రధాన పంటలకు తోడుగా అంతర పంటలు సాగు చేసినట్లయితే అధిక ఆదాయం పొందవచ్చన్నారు. అంతర పంటల సాగు వల్ల పెట్టుబడి ఖర్చులు చాలా వరకు తగ్గుతాయన్నారు. రైతులు మధుసూదన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.

సబ్‌జైలును సందర్శించిన జడ్జి

ఖైదీలతో మాట్లాడుతున్న జడ్జి స్వాతిరెడ్డి

సిద్దిపేట టౌన్,నవంబర్ 6 : సిద్దిపేట సబ్‌జైలును జడ్జి స్వాతిరెడ్డి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఖైదీలతో నేరుగా మాట్లాడి భోజన వసతుల కల్పన, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం స్టోర్ రూమ్,టాయిలెట్లను పరిశీలించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.అంతకు ముందు రిమాండ్ ఖైదీల ముందస్తు అరెస్టు రిమాండ్ దశలో వారి హక్కులను డిస్ ప్లే బోర్డుపైన ప్రత్యేకంగా ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో సబ్ జైలర్ వికాస్ పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయాలి

హుస్నాబాద్, నవంబర్ 6: ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం హుస్నాబాద్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆదిత్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నదని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు దాదాపు రూ.7.500కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నాయకులు రాకేశ్, రాహుల్, చరణ్, భాను, నవీన్, కల్యాణి విద్యార్థులు పాల్గొన్నారు.

దొంగ అరెస్టు

గజ్వేల్, నవంబర్ 6: ద్విచక్ర వాహనాల దొంగను పట్టుకొని అరెస్టు చేశారు. గజ్వేల్ సీఐలు సైదా, ముత్యంరాజు తెలిపిన వివరాల ప్రకారం ద్విచక్ర వాహనాలు దొంగిలించిన దొంగ తూప్రాన్‌లో ఉన్నాడనే నమ్మదగిన సమాచారంతో బుధవారం అక్కడికి వెళ్లిన పోలీసులు తూప్రాన్ మండలం రావెళ్లికి చెందిన దండు రాగూర్‌ను పట్టుకొని విచారించగా ఐదు మోటర్ సైకిళ్లు దొంగిలించినట్లు అంగీకరించినట్లు తెలిపారు. దుండిగల్, గౌరారం పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఒక్కొక్కటి చొప్పున గజ్వేల్‌లో మూడింటిని దొంగిలించినట్లు చెప్పగా వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాల దొంగను పట్టుకున్న సీఐలు, సిబ్బందిని ఏసీపీ పురుషోత్తంరెడ్డి అభినందించారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

మిరుదొడ్డి, నవంబర్ 6: మిరుదొడ్డిటౌన్‌లోని మానవ వనరుల కార్యాలయం ఎదుట బుధవారం ఎంఈవో ప్రవీణ్‌బాబు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించే టాలెంట్ టెస్ట్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

పశువైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

జగదేవపూర్, నవంబర్6: ప్రభుత్